నేటి దినపత్రిక
సూర్య
శుక్రవారం 26
జనవరి 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

## మెరుగైన పౌర సేవలు అందించేందుకే

# కమాండ్ కంట్రోల్ సెంటర్

### - మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి





**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్) :** నెల్లూరు నగర ప్రజలకు మరింత మెరుగైన పౌర సేవలు అందించేందుకు అధునాతన కమాండ్ కంట్రోల్ రూమ్ ఉపయోగపడుతుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన రెడ్డి అన్నారు. గురువారం నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలో అత్యాధునిక హంగులతో, అన్ని రకాల వసతులతో నూతనంగా నిర్మించిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్ వెంట రాగా మంత్రి కాకాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని ప్రజల అవసరాలను తీర్చేందుకు, మెరుగైన పౌర సేవలను అందించేందుకు తీర్చిదిద్దిన అధునాతన కేంద్రం నెల్లూరు కే మకుటాయమానంగా నిలుస్తుందన్నారు. ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి సత్వరమే వాటిని పరిష్కరించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అపరిశుభ్ర ప్రాంతాలను గుర్తించడం, వెంటనే శుభ్రపరిచేందుకు తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నగరంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ద్వారా కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి పర్యవేక్షిస్తూ, ఆయా విభాగాలను అప్రమత్తం చేస్తూ ప్రజలకు మేలైన సేవలను అందించవచ్చునని అన్నారు. సంక్షేమంతో పాటు ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం తమ ప్రభుత్వానికే సాధ్యమన్నారు. ప్రజా సమస్యలు, వాటి పరిష్కారం గురించి ఎవరైతే నిత్యం ఆలోచిస్తారో వారిని ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని, నగర ప్రజలకు సమర్థవంతమైన సేవలందిస్తున్న మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్ కూడా ఎప్పటికీ గుర్తుంటారన్నారు. రాష్ట్రంలోనే పెద్దదిగా, అత్యాధునిక వసతులతో నిర్మించిన కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుతో పౌర సేవలు మరింత మెరుగుపడి, ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేందుకు అవకాశం ఉంటుందని పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఆధునిక వసతులు , అధునాతన సౌకర్యాలతో విశాలమైన కమాండ్ కంట్రోల్ రూమ్ ను తీర్చి దిద్దిన నగరపాలక సంస్థ కమిషనర్ మరియు సిబ్బందికి తమ అభినందనలని జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు.నెల్లూరు నగరాన్ని

మిగతా 2లో

## వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ధన్యవాదాలు

# తెలిపిన అంగన్‌వాడీ కార్యకర్తలు



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లా వైసీపీ ఎంపీ అభ్యర్థి, జిల్లా పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని పలువురు అంగన్వాడీ కార్యకర్తలు కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాగుంట లేఅవుట్‌లోని ఆయన ఇంట్లో కలిసిన అంగన్వాడీలు.. తమ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంపై హర్షం వ్యక్తం చేశారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దృష్టి సారించడంతో తమ సమస్యలు పరిష్కారం అయ్యాయని

మిగతా 2లో

# దుష్ప్రచారాలు, అవాస్తవాలు నమ్మకండి

- కృష్ణపట్నంపోర్టులో కార్యకలాపాలు ఆగడం అసాధ్యం
- టెర్మినల్ సర్వీసులు యధావిధిగా కొనసాగుతున్నాయి
- ప్రతి ఒక్క ఉద్యోగికి అండగా ఉంటాం
- పోర్టును మరింత విస్తరించి ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



**నెల్లూరు, (కలెక్టరేట్ ) మేజర్ న్యూస్ :** కృష్ణపట్నం పోర్టులో కార్యకలాపాలు ఆగడం, కంటైనర్ టెర్మినల్ తరలిస్తారని వస్తున్న అవాస్తవాలు, దుష్ప్రచారాలు నమ్మొద్దని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మధ్యాహ్నం కృష్ణపట్నం పోర్టు టెర్మినల్‌ను మూసివేస్తారని, ఉద్యోగులను తొలగిస్తారనే పుకార్ల నేపథ్యంలో పోర్టు ఉద్యోగులు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కృష్ణపట్నం పోర్టు మూతపడుతుందనే విషయాన్ని మంత్రి కొట్టిపారేశారు. పూర్తి అవాస్తవమన్నారు. ఇక కంటైనర్ టెర్మినల్ సర్వీసులు నిలిపోతాయనేది కూడా పూర్తిగా అవాస్తమని, ఈ విషయాన్ని పోర్టు యాజమాన్యం వారు ఖండిరచారని, యధావిధిగా కంటైనర్ టెర్మినల్ సేవలు

మిగతా 2లో

## మహిళల ఆర్థిక స్వావలంబనకే

# వైయస్సార్ ఆసరా

**రాష్ట్ర మొత్తం 79 లక్షల మంది మహిళలు లబ్ధిదారులకు వైఎస్సార్ ఆసరా ద్వారా 25 వేల కోట్లను అందజేయడం జరిగిందని, సూళ్లూరుపేట నియోజకవర్గం లో 36,000 మంది మహిళలకు వైఎస్సార్ ఆసరా అందించడం జరిగిందని వైయస్సార్ ఆసరా సూళ్లూరుపేట నియోజకవర్గంలో పట్టణ మహిళలకు రూ 3,39,00,000, రూరల్ మహిళలకురూ 3,70,00,000 ఆయన అందజేసిన సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య.**



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.** తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక ఎంపీపీ కురుగొండ్ల ధనలక్ష్మి ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనకే వైయస్సార్ ఆసరా. వైయస్సార్ ఆసరా కార్యక్రమంలో భాగంగా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని

మిగతా 2లో

## మెరుగైన పౌర సేవలు అందించేందుకే

# కమాండ్ కంట్రోల్ సెంటర్



మరింత పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఉద్దేశించిన కమాండ్ కంట్రోల్ రూమ్ నిర్మాణానికి నిధులు అందించిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి నెల్లూరు నగర ప్రజల తరఫున తమ ధన్యవాదాలని మేయర్ పొట్లూరి స్రవంతి అన్నారు. నగర పౌరుల సమస్యలను పరిష్కరించుటలో అన్నివేళలా ముందుంటామని డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు.తొలుత మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్ కమాండ్ కంట్రోల్ రూమ్ పనితీరును వివరిస్తూ 10500 చదరపు అడుగుల విస్తీర్ణంలో 8 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించామని, నెల్లూరు నగరాన్ని నేరుగా పర్యవేక్షిస్తూ, ప్రజా సమస్యలను సత్వరమే తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి వెను వెంటనే చర్యలు చేపట్టేందుకు కమాండ్ కంట్రోల్ రూమ్ ఉపయోగపడుతుందన్నారు. అన్ని రకాల సౌకర్యాలతో రాష్ట్రంలోనే ఉత్తమమైనదిగా తీర్చిదిద్దామన్నారు. సంక్షేమ పథకాలు అందుతున్న వైనం ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వార్డు సచివాలయాల పనితీరు ను సమీక్షించే సౌకర్యం ఉందన్నారు. వివిధ మాధ్యమాల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వివిధ సమావేశాలు నిర్వహించుకునేందుకు కాన్ఫరెన్స్ హాల్ నిర్మాణం కూడా చేపట్టామన్నారు.

# దుష్ప్రచారాలు, అవాస్తవాలు నమ్మకండి

కొనసాగిస్తామని స్పష్టంగా తెలిపారని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.ఒకవేళ ఎప్పుడైనా కంటైనర్ సర్వీసులను తొలగించేందుకు పోర్టు యాజమాన్యం నిర్ణయం తీసుకుంటే, కంటైనర్ సర్వీసెస్ ప్రొవైడర్స్ తరపున తాను పోరాటం చేస్తానన్నారు.

కంటైనర్ సర్వీసులు పోర్టుకు అనుసంధానంగా పనిచేయాలి తప్ప ఏ ఒక్క సర్వీసు కూడా పోర్టు నుంచి తొలగించేందుకు వీలులేదని, తొలగిస్తే ఊరుకోమని మంత్రి పేర్కొన్నారు. అవసరమైతే అదనంగా వెజల్స్ తెప్పించి కంటైనర్ సర్వీసు ద్వారా ఉపాధి పొందుతున్న వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. కంటైనర్ సర్వీసులో పనిచేస్తున్న సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి ఏ ఒక్క ఉద్యోగికి కూడా నష్టం జరగకుండా అండగా వుంటామని, అవసరమైతే వారికి పోర్టులో ఇంతకంటే మెరుగైన ఉద్యోగాలిప్పిస్తామని మంత్రి చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి పోర్టును మరింత విస్తరిస్తామని, దేశానికే తలమానికంగా కృష్ణపట్నం పోర్టును నిలిచేలా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి ప్రజలతోనే పొత్తు .




**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.** వైసీపీకి పొత్తులు అవసరం లేదని, రాష్ట్ర ప్రజలే వైసీపీకి పొత్తులని ఆ పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎండీ. మగ్ధూమ్ మొహిద్దీన్ అన్నారు. గురువారం గూడూరు పట్టణంలోని దర్గావీధిలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మగ్ధూమ్ మాట్లాడుతూ ప్రతిపక్షాలన్నీ ఏకమై వచ్చినా జగన్ మోహన్ రెడ్డి వెంట ప్రజలు ఉన్నారని స్పష్టం చేశారు. ఎన్ని దుష్ప్రచారాలు చేసినా, అసత్య ఆరోపణలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ప్రజలు ప్రతిపక్షాల గురించి మీ పొత్తుల గురించి బాగా అర్థం చేసుకున్నారని, కేవలంటీడీపీనాయకులు లాభాపేక్ష కోసం పని చేస్తున్నారని, జగనన్న ఒక్కడే ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం పాటుపడ్డా రన్నారు. అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ ను ముందుకు తీసుకు పోతున్నారని తెలిపారు. అలాగే ప్రతి పేద వాడి పిల్లల చదువుకు, వైద్యానికి పెద్ద పీట వేస్తూ రైతుల, మహిళల కష్టాలను దూరం చేస్తూ వారికి అండగా నిలిచిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కేవలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. గూడూరు నియోజకవర్గంలోనూ గతంలో వైసీపీ సాధించిన ఓట్ల కంటే రెండింతలు మెజారిటీతో మేరిగ మురళీధర్ గెలవడం ఖాయమన్నారు. గూడూరు పట్టణ మైనారిటీ అధ్యక్షుడు జహీర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం చేసిన ఏకైక నాయకుడు వైఎస్. జగన్మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు. 175 సీట్లకు 175 సాధించి జగన్ మోహన్ రెడ్డి మళ్లీసీఎంఅవుతారన్నారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర కార్యదర్శి మగ్ధూమ్, మైనారిటీ పట్టణ అధ్యక్షుడు జహీర్, యువత అధ్యక్షుడు బాబు, కార్యదర్శులు యస్దాన్, జమీర్, షాకిర్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు బస్ పాస్ లు పంపిణీ



**సీతారాంపురం మేజర్ న్యూస్** మండలంలో దివ్యాంగుల సమావేశ సభ గురువారం నాడు యం.పి.డి.ఓ.ప్రాంగణంలో డివ్యాంగుల సంక్షేమ సంఘం మరియు అఖిలభారత సేవా సంస్థ (సక్షమ్) ఆధ్వర్యంలో మండల వికలాంగుల సంఘం అధ్యక్షుడు రమణయ్య అధ్యక్షతన జరిగిం ది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా జిల్లా సక్షమ్ కోఆర్డినేటర్ కావలి కార్యకర్త వేణుగోపాల్ , ఇంచార్జ యం.పి. డి.ఓ.%ం%.భార్గవి ,యం. ఇ.ఓ. షేక్.మస్తాన్ వలి , హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో భార్గవి మాట్లాడుతూ ఉచిత బస్ పాస్ వల్ల వికలాంగులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. 40 మంది వికలాంగులకు ఉచిత బస్ పాస్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ సంస్థ కార్యదర్శి , వినోద్ కుమార్ ,కేరళ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ కుర్చంద్ ,సీతారామపురం కాసినాయన ఆశ్రమం శివమ్మ , సక్షమ్ అధ్యక్షులు యస్.వి.సురేష్ బాబు ,దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎ.రమణయ్య ,మరియు దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన అంగన్‌వాడీ కార్యకర్తలు



పేర్కొన్నారు. ఎంపీకి జీవితాంతం రుణపడి ఉంటామని ఈ సందర్భంగా వెల్లడించారు. తాము ఏ నాయకుడినీ కలవలేదని, కానీ వేమిరెడ్డి మంచి మనసు చూసి ఆయనను సంప్రదించామన్నారు. ఆయన సహకారంతో ప్రభుత్వం నుంచి సానుకూల నిర్ణయం వచ్చిందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో దాదాపు 100మంది అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకే వైయస్సార్ ఆసరా



పట్టణ మహిళలకు 3,39,00,000, రూరల్ మహిళలకు 3,70,00,000 ఆయన అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న పాదయాత్రలో మహిళలందరూ గత ప్రభుత్వం చేసిన మోసాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తెలియజేయడంతో మహిళలకు భరోసా ఇచ్చి వారి ఆర్థిక స్వావలంబనకు నాలుగు విడతల్లో వైఎస్సార్ ఆసరా ద్వారా 25 వేల కోట్లను అందజేయడం జరిగిందని, రాష్ట్ర మొత్తం 79 లక్షల మంది మహిళలు లబ్ధిదారులు కాగా సూళ్లూరుపేట నియోజకవర్గం లో 36,000 మంది మహిళలకు వైఎస్సార్ ఆసరా అందించడం జరిగిందని ఆయన తెలియజేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో మహిళల సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని ఆయన పేర్కొంటూ రాబోవు ఎన్నికలలో జగనన్నను ఆశీర్వదించి మరొక్క మారు ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఎంపీపీ పురుగుల ధనలక్ష్మి. మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక. మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ అర్బన్ సచివాలయ కన్వీనర్ చదలవాడ కుమార్. నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ చేవూరు చెంగయ్య. విన్నమాల ఎంపిటిసి హరి రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్ ధారా రవి. కౌన్సిలర్ షేక్ షబ్బీర్. కౌన్సిలర్ సరిత. కౌన్సిలర్ వెంకటేశ్వర్లు. వైసిపి నాయకులు పేర్నాటి రాహుల్. వైసిపి ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు కటకం జయరామయ్య. వైసిపి కార్యకర్త షేక్ రహమతుల్లా. వైసిపి కార్యకర్త దక్కిలి కృష్ణ. తదితర వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు

## జిల్లా స్థాయికి సింగనపల్లి జట్టు



**మర్రిపాడు మేజర్ న్యూస్** :ఆడుదాం ఆంధ్ర ఆత్మకూరు నియోజకవర్గ స్థాయి క్రికెట్ ఫైనల్ పోటీల్లో సింగనపల్లి గ్రామ క్రికెట్ జట్టుసత్తా చాటి జిల్లా క్రికెట్ పోటీలకు ఎంపికైంది .ప్రత్యర్థి జట్టు నెల్లూరు పాలెం జట్టుపై 9 పరుగులు తేడాతో విజయకేతనం ఎగురవేసింది. ఫైనల్లో గెలిచిన సింగనపల్లి జట్టుకి మండల ఎంపీడీవోనాగమణి , ఎమ్మార్వో ఆనంద రావు పలువురు వైసీపీ నాయకులుఅభినందనలు తెలియజేశారు.

## గురుకులం విద్యార్థులకు దుస్తులు పంపిణీ.



ముత్తుకూరు, జనవరి 25 ( మేజర్ న్యూస్) అధికార పార్టీ నాయకులు తంబి శ్రీనివాసులు గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం విద్యార్థినిలకు సాయం చేశారు. తన కుమార్తె తంబి లక్ష్మీ వెంకట మనోజ్ఞ జ్ఞాపకార్థంగా 30 మంది విద్యార్థినిలకు అవసరమైన క్రీడా దుస్తులను సొంత నిధులు వెచ్చించి అందజేశారు. కృష్ణపట్నం ఉపసర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా విచ్చేసినారు. 25 వేల రూపాయలు క్రీడా దుస్తులకు వెచ్చించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ సుజాత మాట్లాడారు. గురుకులం కు చెందిన సుమారు 32 మంది బాలికలు రాష్ట్ర స్థాయిలో వివిధ క్రీడా పోటీల్లో పాల్గొన్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. దుంపల శ్రావణి జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్నట్లు ప్రిన్సిపల్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఒక ప్రిన్సిపాల్ సునీత, పిడి శిరీష, పిఈటి స్పందన తదితరులు పాల్గొన్నారు.

## ఓటు ఆయుధంగా భావించాలి.




ముత్తుకూరు, జనవరి 25 (మేజర్ న్యూస్) ఓటును ప్రజలు ఆయుధంగా భావించాలని మండల తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి అన్నారు. గురువారం ముత్తుకూరు మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించింది. రెవెన్యూ శాఖ, విద్యాశాఖ అధికారులు సంయుక్తంగా ర్యాలీ చేపట్టారు. ఈ నేపథ్యంలో ఓటు విలువను గురించి అధికారులు వెల్లడించారు. తదుపరి రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ కు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో దిశగా అధికారి మధుసూదన్, గ్రామ రెవెన్యూ అధికారి అవినాష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శంఖవరం ఎస్సీ కాలనీలో బోరు ఏర్పాటు



వింజమూరు మేజర్ న్యూస్ వింజమూరు మండలం శంఖవరం గ్రామంలో సర్పంచ్ భోగి రెడ్డి మల్లీశ్వరి ఆదేశాల మేరకు జల జీవన మిషన్లో భాగంగా ఎస్సీ కాలనీలో బోరు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యల్లో భాగంగా ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారుఈ కార్యక్రమంలో భోగి రెడ్డి వెంకటరమణారెడ్డి సచివాలయం వివో సురేషు బంక నరసయ్య మాతంగి పెద్దన్న గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# వైసిపి నాయకుల, ప్రజల సమిష్టి కృషితోమేరుగనుగెలిపించుకుంటాం

### ఆత్మీయ సమావేశంలో పేర్నాటి

### కోటలో 28న సామాజిక సాధికార బస్సు యాత్ర

### విజయవంతం చేయాలని పార్టీశ్రేణులకు

### పిలుపు -మేరుగ మురళి



కోట, మేజర్ న్యూస్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు సమిష్టి కృషితో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గూడూరు నియోజకవర్గఇన్చార్జ్ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ ,మేరీగ మురళీధర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. అల్లంపాడులో గురువారం శ్యాం ప్రసాద్ రెడ్డి నివాసంలో వైయస్సార్ సిపి నాయకులు,కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యాం ప్రసాద రెడ్డి మాట్లాడుతూ వైసీపీ బడుగు, బలహీన వర్గాల పార్టీ అని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలుపరచి చూపించాడన్నారు. మీ ఇంట్లో మేలు జరిగితేనే నాకు ఓటేయండి అని లేకపోతేవెయ్యద్దని చెప్పిన దమ్మున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. మేరీగ మురళన్న10 సంవత్సరాలుగా గూడూరు నియోజకవర్గాన్ని కనిపెట్టుకొని ఉన్నాడని వరప్రసాద్ అన్నను గెలిపించినట్లే... ఈ దఫా మేరీగ మురళి అన్నను అత్యధిక మెజారిటీతోఎమ్మెల్యేగా గెలిపించుకుంటాం అన్నారు. గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మేరిగ మురళి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ను అమలు చేస్తూ విద్యా ,వైద్య రంగంలో అనేక సంస్కరణలను తీసుకొస్తున్నారన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో సామాజిక సాధికారతకు పెద్దపీట వేస్తూ బీసీ ,ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వర్గాల వారికి అత్యున్నత పదవులు కట్టబెట్టిన ఘనత సీఎం వైఎస్ జగన్ కే దక్కుతుందన్నారు. గూడూరు నియోజకవర్గ అభ్యర్థిగా నన్ను నియమించడం చాలా సంతోషంగా ఉందన్నారు దానికి మీ అందరి సహకారం ముఖ్యంగా పేర్నాటి సహకారం ఎక్కువగా ఉందన్నారు. రాబోవు రోజులలో మీ అందరిలో ఒకడిగా మెలుగుతూ మీ అందరి సహకారంతో ప్రజలకు సేవ చేసుకుంటానని తెలిపారు. ఈనెల 28న ఆదివారం కోటలో జరిగే ఎస్సీ ఎస్టీ, బీసీ సామాజిక సాధికారిక బస్సు యాత్రను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు శ్రేణులకు ,కార్యకర్తలకు మేరీగ మురళి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు యరటపల్లి మధుసూదన్ రెడ్డి, దువ్వూరు వెంకటరమణారెడ్డి, పాదర్తి రాధాకృష్ణారెడ్డి,బిసి నాయకులు గురు స్వామి ,ఉలవకాయల ప్రసాద్, మాజీ జడ్పిటిసి ఉప్పల ప్రసాద్ గౌడ్, ఎంపీటీసీ మొబిన్ భాష, నరమాల వెంకటరమణయ్య, ఈశ్వర్ రెడ్డి, జగదీష్ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ పరిపాలన స్వర్ణ యుగం.



రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.

ముత్తుకూరు, జనవరి 25( మేజర్ న్యూస్) రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన స్వర్ణ యుగం లాంటిదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం మంత్రి తన చేతుల మీదుగా స్వయం సహాయక సంఘాలకు వైయస్సార్ ఆసరా నాలుగో విడత నిధులు పంపిణీ చేశారు. మండల వైకాపా అధ్యక్షులు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి , ఎంపీపీ గండవరం సుగుణ, జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, మునుకూరు రవికుమార్ రెడ్డి, కృష్ణపట్నం ఉపసర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు. నియోజక వర్గం లో 4,063 యస్.హెచ్.జి గ్రూపులకు సుమారు 122 కోట్లు జమ చేసామని వివరించారు. ముత్తుకూరు మండలంలో 790 యస్. హెచ్. జి.గ్రూపులకు 22.93 కోట్ల రూపాయలు విడుదల చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పొదుపు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీ విజేత



వింజమూరు సచివాలయం 2 :- వింజమూరు మేజర్ న్యూస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఉదయగిరి నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్ర క్రికెట్ విజేతగా వింజమూరు సచివాలయం 2 విజయం సాధించింది. ఫైనల్ పోటీలలో భాగంగా సీతారాంపురం సచివాలయంలోని నెమలిదిన్నె మరియు వింజమూరు నడుమూరు సచివాలయం 2 తలపడగా వింజమూరు సచివాలయం విజేతగా నిలిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైంది. మొదట బ్యాటింగ్ చేసిన వింజమూరు సచివాలయం జట్టు 10 ఓవర్లకి 115 పరుగులు సాధించింది.అందులో ఆ జట్టుకు చెందిన కోడూరు బాలాజీ అత్యధికంగా 58 పరుగులు సాధించి నాట్ అవుట్ గా నిలిచారు తదుపరి నెమళ్ల దీన్నే 10 ఓవర్లు ముసేసరికి 67 పరుగులు చేసి 7 వికెట్లు కోల్పోయి 54 పరుగుల తేడాతో ఓడిపోయింది . మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా కోడూరు బాలాజీ నీ వరించింది. పై కార్యక్రమంలో ఆన్లైన్ స్కోరర్స్ గా సచివాలయాల సిబ్బంది అబ్దుల్ బాషా, ఉదయ్ కిరణ్,మస్తాన్ భాష, సునీల్,నారాయణ వ్యవహరించారు. గ్రౌండ్ ఇన్చార్జిగానరేంద్ర, వ్యాయామ ఉపాధ్యాయ బృందం ప్రభాకర్ రెడ్డి, తిరుపాల్రెడ్డి,శీను బాబు, సచివాలయం2 సెక్రటరీ నాగిరెడ్డి మరియు మ్యాచ్ పరిక్షకులుగా వెలుగోటి కృష్ణ వ్యవహరించారు.

# అడిగేవారు లేరని ఉపాద్యాయుడు ఇష్టారాజ్యం



చిల్లకూరు మేజర్ న్యూస్: చిల్లకూరు మండలం, అద్దేపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు ఉదయం పాఠశాలకు వచ్చి పై అధికారుల అనుమతి లేకుండా బయటకు వెళ్లిపోవడంతో విద్యార్థులు బయట తిరుగుతున్నారు.అసలే తీరప్రాంతం కావడంతో అడిగేవారు లేరనే ధీవసంతో ఇలా విధులకు పంగణామాలు పెట్టడం వెనుక అంతర్యం ఏమిటో తెలియాల్సి ఉంది. అద్దేపల్లి గ్రామంలోని పాఠశాలలో సుమారు నలుగురు లేక ఐదు మంది విద్యార్థులు ఉన్నా ప్రభుత్వం మాత్రం లక్షల్లో ఉపాధ్యాయుడికి జీతం ఇస్తూ భారాన్ని మోస్తున్న విధుల్లో నిర్లక్ష్యంగా ఉండడం అధికారులకే తెలియాలి.పాఠశాలలో గురువారం సుమారుగా ఉదయం 10:30 నిమిషాలకు ఉపాధ్యాయుడు లేని విషయాన్ని చారవాని ద్వారా చిల్లకూరు మండలం విద్యాధికారి దృష్టికి మరియు కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లగా ముందుగా ఎటువంటి అనుమతి తీసుకోలేదని తెలిపారు.

## నూతన సీఐ శ్రీనివాసులు రెడ్డికి బిజెపి నేతల సన్మానం.



**నాయుడుపేట,(మేజర్ న్యూస్):**నాయుడుపేట అర్బన్ నూతన సిఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు రెడ్డిని స్థానిక బిజెపి నేతలు ఘనంగా సన్మానించారు. గురువారం నాయుడుపేట సిఐ కార్యాలయంలో నాయుడుపేట పట్టణ బిజెపి అధ్యక్షులు పాపాడి రాజశేఖర్ రెడ్డి, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు జంపాల మాల్యాద్రి నాయుడు, పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి చిగురాకుల సురేంద్ర లు సీఐ శ్రీనివాసులు రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు సీఐ కు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ క్యాంప్.



**అల్లూరు మేజర్ న్యూస్:-**అల్లూరు మండలం రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు మరియు సిబ్బంది ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రత్యేక శిబిరంలొ భాగముగా మండలంలోని గ్రద్దగుంట గ్రామంలో ప్రారంభ సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అల్లూరు ఎంపీపీ డి.శశిరేఖ పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నటువంటి రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ హరిప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాలలో కూడా చురుకుగా పాల్గొని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ తరపున ఏడు రోజులు పాటు గ్రద్దగుంట గ్రామంలో ప్రజలతో మమేకమై సమస్యల పట్ల అవగాహన విద్యార్థుల చేత మరియు సిబ్బంది చేత ఈ గ్రామంలో జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరు మండలం ఎంపీపీ డి.శశిరేఖ, గ్రద్దగుంట సచివాలయ సెక్రటరీ వై.భవాని, డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హరిప్రసాద్, ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ పిఓలు జే. జయప్రకాష్, మల్లికార్జున, శిరీష, సుధావలి మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రామ్ రాజ్ లేఅవుట్ ను ప్రారంభించిన నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి



**కోట మేజర్ న్యూస్** కోట మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రామ్ రాజ్ లే అవుట్ లను గురువారం వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి లు సంయుక్తంగా ప్రారంభించారు. పట్టణ కేంద్రంలో అన్ని హంగులతో, ఆధునిక వసతులతో సామాన్యులకు సైతం అందుబాటు ధరలతో రామ్ రాజ్ లే అవుట్లను ప్రారంభించారు. మండల కేంద్రంలో అతి తక్కువ ధరలకు ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన రామ్ రాజ్ లే అవుట్ల యాజమాన్యం పలగాటి వంశీకృష్ణ రెడ్డి గారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, వ్యాపారస్తులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

## వరిలో తెగులు నివారణకు సస్యరక్షణ పద్ధతులు పాటించండి .... ఏ డి ఏ నాగార్జునసాగర్



**డక్కిలి మేజర్ న్యూస్:** శుక్రవారం వెంకటగిరి సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు నాగార్జునసాగర్ చాపలపల్లి, మిట్టపల్లి నాగవోలు లింగసముద్రం గ్రామాల వరి పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎన్ఆర్ వరి 15048 వరి రకం ప్రస్తుతం పొట్ట దశ, వెన్ను దశలో ఉందని రాత్రి ఉష్ణోగ్రత తక్కువగా మంచు ఎక్కువగా ఉన్నందువలన అగ్గి తెగల్లు,మెడ విరుపు ఓరి పంటలో ఎక్కువగా ఉందన్నారు. వాటి నివారణకు ట్రై సైక్లోజల్ 120 గ్రాములు ఎకరానికి పిచికారి చేసుకోవాలని లేదంటే ఫిజియోన్ 350 గ్రాములు లేదా కాసు బి 500 గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలన్నారు, అదేవిధంగా కొన్నిచోట్ల వరి లేత దశలో ఉందని ఆ పైరుకు ఆకు ముడత ఆశించటం గమనించడం వలన చిన్న గొంగళి పురుగు దశలో ఉన్నప్పుడు కాట్రాప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు లేదా స్లుస్బెండోమైడు 25 %ఎశ్రీ% ఎకరానికి పిచ్చికారి చేసుకుంటే వరిలో మంచి దిగుబడులు వస్తాయన్నారు. వరిలో పోటాష్ ఎరువులును తప్పనిసరిగా వేసుకోవాలన్నారు,ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయ భారతి,వి ఏ ఒ గౌతమి, రైతులు పాల్గొన్నారు.

## పదో తరగతి హాస్టల్ విద్యార్థులకు పరీక్ష అట్టల పంపిణీ



**పొదలకూరు మేజర్ న్యూస్..** పట్టణంలోని ఎస్సీ బాలుర హాస్టల్, పాత ఎస్సీ బాలికల హాస్టల్( దాచూరు) లోని పదవ తరగతి విద్యార్థులకు పట్టణంలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అన్నం సుబ్బారావు దంపతులు పరీక్ష అట్టలు స్కేల్లు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పొదలకూరు ఏ ఎస్ డబ్ల్యూ ఓ నరసింహారెడ్డి పాల్గొని విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఏఎస్ డబ్ల్యూఓ నరసింహ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, క్రమం తప్పని శిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. పదవ తరగతిలో మంచి ఫలితాలను రాబట్టి జీవితంలో ఉన్నత స్థాయిలో చేరాలని ఆకాంక్షించారు .ఇందు కోసం ఇప్పటికే ప్రత్యేక స్టడీ మెటీరియల్ ,ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజ్ఞాన్ కళాశాల ప్రిన్సిపల్ అన్నంసుబ్బారావు మాట్లాడుతూ తమ తండ్రి అన్నంచెంచయ్య, తమ మామ ఆరుమూళ్ళ నారాయణ, అత్తమ్మ సుజాత జ్ఞాపకార్థం విద్యాపకారణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా హాస్టల్ వార్డెన్లు సీ.హెచ్.విద్యులత,ప్రవీణా, ఏ.ఎస్.డబ్ల్యూ.ఓ కార్యాలయ సిబ్బంది పరమేశ్వర్, రజని,విజ్ఞాన్ కాలేజీ అకడమిక్ ఇన్చార్జ్ కృష్ణ పాల్గొన్నారు

## గిరిజన ప్రాంతాల్లో 4జీ సేవలు అందించడం గొప్ప కార్యక్రమం

### 300 సెల్ టవర్స్‌ను ప్రారంభించిన సీఎం జగన్

### మండల అధ్యక్షులు చింతం రెడ్డి సుబ్బారెడ్డి

**సీతారామపురం మేజర్ న్యూస్** మారు ప్రాంతాల్లో డిజిటల్ సేవలు అందించాలని, వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పట్టణ ప్రాంత ప్రజలు తో డిజిటల్ సేవలు అందాలని జగనన్న మంచి సంకల్పం తో పని చేస్తున్నారని సీతారామపురం మండలం వైఎ స్సార్ సీ పీ అధ్యక్షులు చింతం రెడ్డి సుబ్బారెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ
మారుమూల గిరిజన ప్రాంతాల్లో 4జీ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు.గిరిజన ప్రాంతాల్లో 300 4జీ సెల్ టవర్స్‌ను ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించారన్నారు. తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్చువల్‌గా సెల్ టవర్స్‌ను సీఎం వైయస్ జగన్ ప్రారంభించడం శుభపరిణామం అన్నారు. జగనన్న పాలనలో ఇటీ రంగం ముందు ముందు మరింత రెట్టింపు స్థాయిలో అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమలు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్‌శాఖ మంత్రి



గుడివాడ అమర్నాథ్, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, ఐటీశాఖ కార్యదర్శి కోన శశిధర్, కమ్యూనికేషన్స్ (ఐటీశాఖ) డైరెక్టర్ సి చంద్రశేఖర్ రెడ్డి, భారతీ ఎయిర్‌టెల్, రిలయెన్స్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల రిహార్సల్స్ పరిశీలించిన జిల్లా ఎస్పీ



**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:**75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల రిహార్సల్స్ జిల్లా ఎస్పీ తిరుమలేష్ రెడ్డి పరిశీలించి, పెరేడ్ బాగుంది. ఇదే స్ఫూర్తితో రేపు కూడా పెరేడ్ రెట్టింపు ఉత్సాహంతో చేయాలని ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూజెండా వందనం నకు విచ్చేసే ముఖ్య అతిథి, అతిథులు గౌరవార్ధం ఇచ్చే వందన సమర్పణ విషయంలో అప్రమత్తంగా ఉండాలి.ప్రతి ఒక్కరినీ డి ఎఫ్ ఎం డి ద్వారా తనిఖీ చేసి పంపాలని, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.కట్టు దిట్టమైన బందోబస్తు ఏర్పాట్లతో భద్రతా పరంగా ఎటువంటి అసౌకర్యం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన భద్రత చర్యలు తీసుకోవాలన్నారు.జెండా వందనంనకు విచ్చేయు ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, స్వాతంత్ర సమరయోధులు, విద్యార్దులు , ప్రజలకు సరియైన సదుపాయాలపై పలు సూచనలు చేశారు.గణతంత్ర వేడుకల మొదలు కార్యక్రమం నుండి చివరి వరకు జరుగు అన్ని అంశాలను పరిశీలించినారు.వాహనాల పార్కింగ్ నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.తదుపరి ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు, సలహాలు చేసినారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(అడ్మిన్), అడిషనల్ ఎస్పీ (ఏ అర్), డి ఎస్పీ-హెచ్ .జి అర్ ఐ అడ్మిన్, వెల్ఫేర్, ఏఎన్ఎస్, యం టి, హెచ్. జి, యస్బి-సిఐ , అర్ యస్ ఐ , సిబ్బంది పాల్గొన్నారు.

# కరటంపాడులో ప్రకృతి సేద్య క్షేత్ర పరిశీలన







**ఆత్మకూరు, మెజర్ న్యూస్ :** ఆత్మకూరు మండలం కరటంపాడు లోని ఎల్ శ్రీ పి సుబ్బరాయుడు ఏటీఎం మోడల్ క్షేత్రాన్ని జిల్లాస్థాయి అధికారులు అడిషనల్ డిపిఎం మునిరత్నం, ఆర్టీసీ రీజినల్ టెక్నికల్ కోఆర్డినేటర్ రవిచంద్ర ప్రసాద్ సార్, కరటంపాడు లోని డంపింగ్ యార్డ్ లో వేసినటువంటి ఏటీఎం మోడల్ పరిశీలిం చడానికి వచ్చారు.వారితో పాటుగా ఎం టి వెంకటలక్ష్మి, ఎం సి ఆర్ పి లు డి కాశి వీరనారాయణ పద్మ ఎంసీఏలు అరుణ అర్చన మోడల్ మేకర్స్ ఈ శ్రీనివాసులు ఎన్ ప్రసాద్ ఐ సి ఆర్ పి దొరసానమ్మ పాల్గొన్నారు అడిషనల్ డిపిఎం మాట్లాడుతూ ఇలాంటి మోడల్ జిల్లాలో నెంబర్ వన్ గా ఉందని చెప్పడం జరిగింది.దీని యొక్క ఉద్దేశం ఏటీఎం అంటే ఎనీ టైం సంపాదన అంటే ఆకుకూరలు నెల నుంచే మొదలవుతాయి ఆ తర్వాత కూరగాయలు గడ్డ జాతి కూరలు తీగజాతి కూరగాయలు బెండ చిక్కుడు వంగ టమోటా క్యాబేజీ లాంటివి రోజు కూడా కోసే కూరగాయలు లో మంచి ఆదాయం పొందవచ్చు నెలకు 15 నుంచి 20,000 దాకా ఆదాయం పొందవచ్చు అని తక్కువ నీటితో ఖర్చు తక్కువతో ఎక్కువ ఆదాయం పొందవచ్చు అని రైతులకు మరియు క్యాడర్స్కు చెప్పడం జరిగింది.రవిచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కరటంపాడు లో ఈ మోడల్ ని ఆదర్శంగా అందరూ కూడా చేసుకొని తక్కువ ఖర్చుతో తక్కువ నీటితో రసాయనాలు పురుగుమందులు లేకుండా ద్రవ జీవామృతం కషాయాలు తో ఎక్కువగా ఆదాయం పొందవచ్చు అన్నారు.

# మాకు అండర్ పాస్ కావాలి బాబోయ్

### జాతీయ రహదారిపై అష్టదిగ్బంధజం

### రోడ్డు పై బైటాయించిన కామిరెడ్డి

### ధర్నాలో పాల్గొన్న వందలాది మంది ప్రజలు

### 2 గంటల సేపు నిలిచిపోయిన వాహనరాకపోకలు



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**మాకు అండర్ పాస్ కావాలి బాబోయ్ అంటూ వందలాది మంది ప్రజలు ధర్నాకు దిగారు.మండలంలోని పెసల గుర్రపుతోట వద్ద నెల్లూరు జిల్లా కేంద్ర సహకారం బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు ధర్నాకు దిగారు.అండర్ పాస్ కావాలి అంటూ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి రోడ్డు పై బైటయించి ప్లకార్డు లు పట్టుకొని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయుడుపేట పూతలపట్టు 71 వ జాతీయ రహదారి 6 లైన్ ల విస్తరణలో ఆర్ అండ్ బి అధికారులు కొన్ని గ్రామాల దగ్గర అండర్ పాస్ బ్రిడ్జిలు నిర్మించడం మర్చిపోయారని దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.మండలంలోని చిల్లకూరు వడ్డిపాలెం, పెసల గుర్రపుతోట పెన్నేపల్లి తల్వాయిపాడు వద్ద అండర్ పాస్ బ్రిడ్జిలు తప్పక నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.గుర్రపుతోట వద్ద అండర్ పాస్ నిర్మించడం వల్ల మేనకూరు సెజ్ కంపెనీలకి పోయే దానికి ఉద్యోగులకు చాలా సులువైన మార్గమని తెలిపారు.అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ మూడు గ్రామాల్లో అండర్ పాస్ బ్రిడ్జి లు నిర్మించాలని కోరారు.అధికారులు తక్షనమే చర్యలు తీసుకోక పోతే నూతనంగా నిర్మించిన రోడ్డలు పగలకొట్టి జైలుకు పోయేదానికి కూడ సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు.అధికారులు చర్యలు తీసుకొనే వరకు ఈ ఉద్యమం ఇంతటితో ఆగదని వారు పేర్కొన్నారు. వారు చేసిన ఆందోళన వల్ల దాదాపు 2 గంటల సేపు వాహన రాకపోకలు నిలిచిపోయాయి. ఈ ధర్నాలో వందలాది మంది ప్రజలు హాజరవ్వడం విశేషంగా మారింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పీటీసీ నన్నం ప్రిస్కిల్లా, పాలచ్చురు సర్పంచ్ పెళ్లూరు షర్మిల రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, వైస్సార్సీపీ నాయకులు కాటంరెడ్డి రామలింగారెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, మద్దాల కీర్తిరెడ్డి, దువ్వూరు సతీష్ రెడ్డి, గుండాల సురేష్ రెడ్డి, టీడీపీ నాయకులు మాడుపూరు మురళీనాయుడు

# ఓటు వినియోగంతోనే ప్రజాస్వామ్యం పరిరక్షణ.... తాహిశిల్దార్ రమేష్ బాబు



**డక్కిలి మేజర్ న్యూస్ :** ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక పౌరులు ఎన్నికలలో తమ ఓటును వేసినప్పుడే ప్రజాస్వామ్యం మనుగుడా సాగిస్తుందని తహిశిల్దార్ రమేష్ బాబు మాట్లాడారు, శుక్రవారం జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా సీనియర్ ఓటర్లు ను సన్మానించారు, మండలంలో ఓటర్లు నమోదు కార్యక్రమంలో మంచి ప్రతిభ కనబరిచిన బిఎల్ఓ లకు అవార్డును ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తాహిసిల్దార్ రమేష్బాబు తో మాట్లాడుతూ భారత రాజ్యాంగం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక స్త్రీ పురుషులు ఓటు నమోదుకు వేయడానికి అర్హులని, తమ ఓటును తమకు నచ్చిన పార్టీలు మరియు అభ్యర్థులకు కుల మత లింగ భాషా బేధాలు లేకుండా వేసుకునే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. ఎన్నికలలో మంచి నాయకులను ఎన్నుకున్నప్పుడే పరిపాలన అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాకతీయ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎంపీడీవో ప్రసన్నకుమారి,ఎంఈఓ వెంకటేశ్వర్లు, డీటీలు హరికృష్ణ, ప్రసన్న, సీనియర్ అసిస్టెంట్ సుధీర్ బాబు, మండల సర్వేయర్ సుబ్రహ్మణ్యం,పూజిత, పార్వతి,ఆర్ఐ రాజేష్, జూనియర్ అసిస్టెంట్లు నరసింహులు, హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తాహిసిల్దార్ కార్యాలయం నుండి కమ్మపల్లి రోడ్డు సెంటర్ వరకు ఓటు నమోదు వినియోగంపై ర్యాలీ చేయడం జరిగింది.

## రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి





**ఆత్మకూరు,మేజర్ న్యూస్:** రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ గురువారం వారు ధర్నా నిర్వహించారు.ఉద్యోగ విరమణానంతరం రావలసిన D.A అరియర్స్ 11 వ PRC బకాయిలు ఇవ్వాలని మెడికల్ రియంబర్స్ 2 లక్షల రూపాయల నుండి 5 లక్షల రూపాయలకు పెంచాలని, గతంలో 75,80 సంవత్సరాలు నిండిన పెన్షనర్స్ కు క్వాంటమ్ పెన్షన్ తగ్గించడం అన్యామని గతంలో ఇచ్చిన విధంగానే ఇవ్వాలని %జుఃనూ% కార్డులకు రాష్ట్రంలో ఉన్న అన్ని ఆసుపత్రులలో వైద్యం చేసే విధంగా చర్యలు తీదికోవాలని, ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి రావలసిన వైద్య ఖర్చుల బకాయిలు చెల్లించాలని రాష్ట్ర వ్యాప్తంగా పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో తాలూకా కర్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రిటైర్డ్ ఉద్యోగుల సంఘ నాయకులు కె. సుధాకర్ రావు, మణిప్రసాద్,రామమూర్తి, పెంచలయ్య, నారయ్య, ఫరీద్ బాషా, పలువురు విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## 18 సం. వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి.



**గూడూరు రూరల్. మేజర్ న్యూస్..**జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి విద్యార్థినీ విద్యార్థులతోఏర్పాటుచేసినర్యాలీనితాసిల్దార్ లీలారాణి ప్రారంభించారు టవర్ క్లాక్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారుతాసిల్దార్ లీలారాణి మాట్లాడుతూ మంచి నాయకుడిని ఎన్నుకునేందుకు ఓటు తప్పనిసరిగా ఉండాలని ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని అలాగే ఓటు ఉన్నవారు తప్పనిసరిగా ఎన్నికల అప్పుడు ఓటును వినియోగించుకోవాలని సూచించారు ఈ ర్యాలీలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు ,ఉపాధ్యాయులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. .

## లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్ లో క్రీడోత్సవాలు



**గూడూరు, మేజర్ న్యూస్** లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్ 39 వ క్రీడోత్సవాలు ( స్పోర్ట్స్ డే) ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా మామిడి లక్ష్మయ్య విచ్చేసినారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకి చదువుతోపాటు, ఆటలు కూడా ఎంత ముఖ్యమో చక్కటి ఉదాహరణలతో వివరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని, బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపల్ నమశివాయం గారు, హెడ్మాస్టర్ సురేష్ కుమార్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వృత్తి విద్యా కోర్సులపై విద్యార్థులు మెలకువలు నేర్చుకోవాలి



**సీతారామపురం మేజర్ న్యూస్** వృత్తి విద్యా కోర్సులపై విద్యార్థినే విద్యార్థులు మెలకువలు తెలుసుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ఎం రహమాన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వృత్తి విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు దుత్తలూరు పరిధిలోని సీడ్స్ శిక్షణ కేంద్రాన్ని నైపుణ్య శిక్షణ తరగతులు పరిశీలించేందుకు గాను ఆదర్శ పాఠశాల విద్యార్థిని విద్యార్థులను పంపడం జరిగిందన్నారు.విద్యార్థిని విద్యార్థులు తాము చదువుతున్న విద్యతోపాటు వృత్తి విద్యా కోర్సులపై సైతం అవగాహన పెంచుకొని సొంతంగా ఎదిగే దానికోసం ప్రయత్నించాలని తెలిపారు. ఆపెరల్ ,మల్టీమీడియా రెండు కోర్సుల యొక్క ఉపయోగాలు మెలకువలను పూర్తిస్థాయిలో తెలుసుకోవాలని తెలిపారు. ఆదర్శ పాఠశాల ఆపేరల్ ఉపాధ్యాయిని కళ్యాణి, మల్టీమీడియా ఉపాధ్యాయుడు సాయినాథ్, మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో వృత్తి విద్య కోర్సులు గడిచిన ఏడు సంవత్సరాల నుంచి ఉన్నాయని పదవ తరగతి పూర్తయిన విద్యార్థిని విద్యార్థులకు పదవ తరగతి పాస్ సర్టిఫికెట్ తో పాటు వృత్తి విద్యా కోర్సు ఉత్తీర్ణత సర్టిఫికెట్ సైతం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ఆదర్శ పాఠశాలలో వృత్తి విద్య కోర్సులు నేర్చుకుని ఉత్తీర్ణులైన వారు సొంతంగా ఎదుగుతూ ఎంతోమందికి ఉపాధి అవకాశాలు ఇచ్చేదిశగా ముందు సాగుతున్నారని తెలిపారు. ఇక్కడ ఇంటర్మీడియట్ వరకు విద్య చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు పై తరగతులు చదువుకుంటూ పార్ట్ టైం గా తాము నేర్చుకున్న వృత్తి విద్యను చేసుకుంటూ పై తరగతులు సైతం చదువుతున్నారని తెలిపారు.

### జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలంలో నేడు జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకొని స్థానిక పోలీస్ స్టేషన్ నుండి బంగ్లా సెంటర్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ, ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది కావునా . ప్రజాస్వామ్యంలో మాత్రమే భావస్వేచ్ఛకు అవకాశం ఉంటుందని, ముఖ్యంగా యువత, విద్యా ధికులు ఓటు హక్కును వినియోగించుకోవాలనీ . అధికశాతం గ్రామీణ ప్రాంత ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని, పట్టణ ప్రాంత ప్రజలు, యువత ఓటు హక్కును విని యోగించుకుని రాజ్యాంగాన్ని గౌరవించుకుని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందనిఆయనతెలిపేరు. వయోజనులైన ప్రతి వ్యక్తికీ ఎలాంటి బేధభావాలు లేకుండా ఓటు హక్కును కల్పించింది మన రాజ్యాంగం కాబట్టి,రాజకీయ ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే సాంఘిక, ఆర్థిక,సమానత్వాన్ని సాధించాలని, ఆయన తెలియజేసేరు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### సీనియర్ ఓటర్లకు సన్మానం.

**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు తహసీల్దార్ కార్యాలయంలో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సీనియర్ ఓటర్లకు తాసిల్దార్ ఎన్ వి నరసింహమూర్తి ఘనంగా సన్మానించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఓటు యొక్క ప్రాధాన్యత గూర్చి తాసిల్దార్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సెల్వరాజ్,ఎంఈఓ నసీమ్అలీ, వాకాడు యస్ సి బాలుర గురుకుల కళాశాల ప్రిన్సిపాల్,వీఆర్వో, వీఆర్ఏ తదితరులు పాల్గొన్నారు

## అరాచక పాలన పోవాలి- తెలుగుదేశం రావాలి



### మాజీ ఎమ్మెల్యే బొల్లినేని

**వింజమూరు మేజర్ న్యూస్** ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అరాచక పాలన పోవాలని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు తెలిపారు ఆదివారం వింజమూరులో మండల తెలుగుదేశం కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ఉత్తర హరిజనవాడలో జరిగిన ప్రజా దీవెన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మండల నేతలతో కలిసి ఇంటింటికి తిరిగి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కి సంబంధించిన కరపత్రాలను అందజేస్తూ తెలుగుదేశం పార్టీకి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు ప్రస్తుతం రాష్ట్రంలో అరాచకాలు తప్ప అభివృద్ధి కనిపించడం లేదని ఆయన అన్నారు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని ఇప్పటికే రాష్ట్రం అభివృద్ధిలో ఎంతో వెనుకబడిందన్నారు నియోజకవర్గంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప మరొకటి కనిపించదన్నారు ఉదయగిరి నియోజకవర్గం లో 3600 కోట్లతో కంటికి కనిపించే అభివృద్ధి పనులను చేపట్టామని ఆయన అన్నారు జనసేన నాయకులు స్వచ్ఛందంగా కార్యక్రమానికి విచ్చేసి పార్టీ విజయానికి కృషి చేస్తున్నారని తెలిపారు గ్రామీణ రహదారులు గుంతమయమైన పట్టించుకున్న వారే లేకుండా పోయారన్నారు రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం ప్రభుత్వానికి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు అన్యాయంగా అమాయకులపై అక్రమ కేసులు బనాయించడం పరిపాటిగా మారిందన్నారు ప్రజా దీవెన కార్యక్రమానికి ప్రజలు మంగళహారతులు ఇచ్చి బ్రహ్మరథం పడుతున్నారన్నారు ఎన్నికలు ఎప్పుడు వస్తాయో అంటూ ఎదురు చూస్తున్నారని తెలుగుదేశం ప్రభుత్వానికి ఓటేసి ఈ అరాచక పరిపాలనను వదిలించుకుందామని ఆశతో ఉన్నారన్నారు మా ప్రభుత్వ ఆయాంలో ఆగిపోయిన అభివృద్ధి పనులను తిరిగి ప్రభుత్వం రాగానే చేపడుతామని ఆయన తెలిపారు ఈ గ్రామానికి మొట్టమొదటిసారిగా రోడ్డు మార్గాన్ని కల్పించింది తెలుగుదేశం పార్టీ అని తెలిపారు కావున రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో కోడూరి నాగిరెడ్డి గూడా నర్సారెడ్డి చల్ల వెంకటేశ్వర్లు చల్ల శ్రీనివాసులు దంతులూరి వెంకటేశ్వరరావు మంచాల శ్రీనివాసులు గురజాల వాసు జి సుదర్శన్ రెడ్డి కొండపల్లి వెంకటేశ్వర్లు షేక్ ఖాజావలి యారం కృష్ణయ్య చావా మహేంద్ర చెన్నుపాటి ప్రసాద్ పాముల పాటి మాల్యాద్రి షేక్ బాదుల్లా షేక్ అబ్దుల్ నబి గంగ పట్ల వెంగయ్య తిరుపతి ఆచారి బొగ్గవరపు వేణు డి రామ్మోహన్ ఆరికొండ శ్రీనివాసులు అబ్బయ్య నాయుడు సుబ్బారావు గురజాల వెంకటరమణయ్య ఏగినేని శ్రీనివాసులు నాయుడు జనసేన నాయకులు ఇమ్రాన్ భాష సుభాని ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## బీసీల అభివృద్ధి,సంక్షేమం తెలుగుదేశం పార్టీలోనే సాధ్యం.



బీసీ గూడూరు నియోజకవర్గ కార్యదర్శి గుండుబోయిన కస్తూరయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, గూడూరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్,పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ లు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మాయమాటలతో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే 40 కులాలను బీసీలలో చేర్చి,24 శాతానికి రిజర్వేషన్లను తగ్గించి,16వేలకు పైగా పదవులను బీసీలకు దూరం చేశారన్నారు.75 వేలకోట్ల వరకు బీసీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి,30కిపైగా సంక్షేమ పథకాలను రద్దు చేసి,14 లక్షల ఎకరాల అసైన్డ్ భూముల కబ్జాకు పాల్పడి,70 వేలకు పైగా బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయకుండా మోసం చేశారన్నారు.బీసీలకు మంత్రి పదవులిచ్చి,పెద్దారెడ్లకు పెత్తనాన్ని కట్టబెట్టి,74మంది బీసీ నాయకులను ప్రభుత్వం క్రూరంగా నరికి చంపించిందని ఆరోపించారు.రాష్ట్రంలో బీసీలపై జరిగిన దాడులకు సంబంధించి బుక్ లేట్ ను విడుదల చేశారు.బీసీలను ప్రోత్సహించి,ప్రాధాన్యత నిస్తూ, సమాజంలో సగర్వంగా తలెత్తుకునేలా అన్ని రంగాలలో గుర్తింపునిచ్చిన తెలుగుదేశం పార్టీని,బీసీలు ఐక్యమై 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును, గూడూరు ఎమ్మెల్యేగా డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ను గెలిపించుకోవాలన్నారు.అన్ని సామాజిక వర్గాలకు లబ్ధి జరగనున్న బాబు షూరిటీ–భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు. బీసీలను అణగదొక్కిన జగన్ పార్టీ అడ్రస్సు గల్లంతయ్యేలా సత్తా చాటాలన్నారు. అంతకుముందు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పాశిం సునీల్ కుమార్, నరసింహ యాదవ్ లను పార్టీ మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో మంగళ వాయిద్యాలతో ఆహ్వానించారు.మండలంలోని ప్రతి పంచాయతీ నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన బీసీలతో సభా ప్రాంగణం జనసంద్రంగా మారింది. జయహో బిసి కార్యక్రమం విజయవంతమవడం నాయకులు, కార్యకర్తలలో జోష్ నింపింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కమిటీ సభ్యులు మునుస్వామి,పార్లమెంట్ అధ్యక్షులు రుద్రకోటి సదాశివం, మనోహరాచారి,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచు రామయ్య,తిరుపతి పార్లమెంట్ వాణిజ్య విభాగ కార్యదర్శి రామిశెట్టి పవన్,హరినాథ్, కందల బాలకృష్ణ యాదవ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు కాపులూరు చెంచు రామయ్య ఆచారి,దొడ్డగ వెంకటరమణ, వేగూరు గోపాల్, అంకబాబు, మురళీధర్,కాకి శ్రీనివాసులు, తీగల సురేష్, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### బీసీలను అణగదొక్కిన జగన్ పార్టీ అడ్రస్సు గల్లంత కావాలి: బీసీ నాయకులు.

### చిట్టమూరులో జయహో బీసీ కార్యక్రమం విజయవంతం.

**చిట్టమూరు మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు బడుగు, బలహీన వర్గాలకు అధిక ప్రాముఖ్యతను కల్పించి, సముచిత స్థానం కట్టబెట్టగా చంద్రబాబు నాయుడు బీసీల పక్షపాతిగా మరింత ఉన్నత పదవులు,రిజర్వేషన్లు కల్పించి వారి అభ్యున్నతికి పని చేశారని బీసీ నాయకులు పలువురు పేర్కొన్నారు.గురువారం తెలుగుదేశం పార్టీ చిట్టమూరు కార్యాలయ ఆవరణంలో ఏర్పాటుచేసిన జయహో బీసీ కార్యక్రమానికి పలువురు జిల్లా,నియోజకవర్గ,మండల స్థాయి నాయకులు పలువురు పాల్గొన్నారు.తెదేపా

## ఏఎస్ పేట దర్గా హుండీ లెక్కింపు పూర్తి

## కోటి 61 లక్షలు ఆదాయం



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ వారి దర్గా ఉండి లెక్కింపు కార్యక్రమం పూర్తయిందని వక్ఫ్ బోర్డ్ దర్గా ఈవో మహమ్మద్ హుస్సేన్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు అధికారులు ఇబ్రహీం బేగ్ గౌస్ మొహిద్దీన్ లు తెలిపారు ఈ మేరకు ఒక కోటి 61 లక్షల 798 రూపాయలు నగదు రూపేనా దర్గాకు ఆదాయం వచ్చినట్లు తెలిపారు ఈ సందర్భంగా దర్గా కార్యాలయంలో ఈవో మహమ్మద్ హుస్సేన్ అధికారులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత 11 నెలల అనంతరం దర్గా హుండీలను లెక్కించడం జరిగిందని తెలిపారు హైకోర్టు ఆదేశాల మేరకురాష్ట్ర వక్ఫ్ బోర్డు అధికారులు రెవిన్యూ పోలీసులు సమక్షంలో లెక్కింపు కార్యక్రమాన్ని గత వారం రోజుల నుండి ప్రారంభించడం జరిగిందని తెలిపారు ఈ మేరకు దర్గాలో మొత్తం 17 హుండీలు గాను ఒక కోటి 66 లక్షల 798 రూపాయలు నగదు రూపేనా 26 గ్రాముల 70 మిల్లీలు బంగారు రూపేనా ఏడు కేజీల 149 గ్రాములు వెండి వచ్చినట్లు అధికారులు తెలిపారు అలాగే 11 నెలలకు సంబంధించి దర్గాకు 97 లక్షల రూపాయలు విరాళాల రూపాయల భక్తుల నుంచి వచ్చినట్లు పేర్కొన్నారు మొత్తం దర్గా ఆదాయం 11 నెలలకు సంబంధించి రెండు కోట్ల 58 లక్షల రూపాయలు వచ్చాయని తెలిపారు రాష్ట్రంలో దర్గాకు వచ్చిన ఆదాయం ఎక్కడా లేదని ఏఎస్ పేట దర్గా మొదటి స్థానంలో నిలిచినట్లు తెలిపారు

## జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఏఎస్పేట మండల తహసీల్దార్ పి లక్ష్మీ నరసింహ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా తొలుత తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో సీనియర్ ఓటర్లను శాలువా కప్పి పూలమాలలతో సత్కరించారు నూతనంగా ఓటు హక్కు కలిగిన యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు అనంతరం తాసిల్దార్ కార్యాలయం నుండి ర్యాలీగా బస్టాండ్ వరకు చేరి మానవహారంగా ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ రవితేజ సీనియర్ అసిస్టెంట్ పెంచలయ్య వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

**మర్రిపాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడులో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ ఆనందరావ్ ఉన్నతపాఠశాల విద్యార్థులతో ర్యాలీగా వచ్చి బస్టాండ్ సెంటర్ లోని నాలుగు రోడ్ల కూడలిలో మానవహారం గురువారం నిర్వహించారు. అనంతరం అధికారులు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. సీనియర్ ఓటర్లను తహసీల్దార్ పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని, 18ఏళ్ళు నిండి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా తమ పేరు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఓటు హక్కును వినియోగించుకునేందుకు నగదును కానీ మద్యం బాటిల్ కానీ బానిస కాకూడదని తెలియజేశారు. ప్రజాస్వామ్య రాజ్యంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు దోహదపడాలని తెలిపారు. దాదాపుగా మరిపాడు సెంటర్లో విద్యార్థులు మానవహారాన్ని ఐదు ని ఐదు నిమిషాల పాటు నిర్వహించి ఓటు హక్కును వినియోగించుకునేందుకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు.



అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద సీనియర్ ఓటు హక్కు కలిగిన ఓటర్లను పూలమాల శాలబాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సురేంద్ర, ప్రధానోపాధ్యాయురాలు పద్మలత ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ ఆసరా సంబరాలు...

**మీ హక్కును మీకందరించిన జగనన్నను ఆశీర్వదించండి..**

**అబద్దపు హామీలను ఇవ్వాల్సిన అవసరం జగనన్నకు లేదు.**

**మెనిఫెస్టోకు నిజమైన అర్థం చెప్పిన జగనన్న...**

**సంక్షేమ పాలన కొనసాగించేందుకు మీరంతా తోడుగా నిలవాలి..**

**సంగంలో వైఎస్సార్ ఆసరా రూ.5.08 కోట్ల నమూనా చెక్కును అందచేసిన ఎమ్మెల్యే మేకపాటి..**

**ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి.**



**సంగం.మేజర్ న్యూస్.** గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను తప్పి మహిళలను మోసం చేశారని, వారి హక్కులను సైతం కోల్పోయే విధంగా పాలన సాగించారని, అక్కచెల్లెమ్మలకు వారి హక్కులను వారి చేతుల్లో పెట్టి వారిని ఆర్థికంగా బలవంతులను చేసిన ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ప్రజలంతా మరోసారి ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేసుకుని సంక్షేమ పాలన కొనసాగించుకుందామని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన సంగంలో వైఎస్సార్ ఆసరా 4వ విడత సంబరాలకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంగంకు వచ్చిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన అనంతరం సంక్షేమప్రధాత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పొదుపు మహిళలతో కలసి భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలతో తమ జీవితాల్లో జరిగిన మార్పులను అందరితో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వం మహిళలను ఆదుకుంటామని చెప్పి ఎన్నో హామీలు ఇచ్చారని, మహిళలు రుణమాఫీ చేస్తామని చెప్పి మాట తప్పిన విషయం అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. 2019లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి అయిన తరువాత నూటికి నూరు శాతం అమలు చేశారన్నారు. 2019 వరకు ఉన్న రుణాలను నాలుగు విడతల్లో అక్కచెల్లెమ్మలకు అందచేస్తానని ఎంత భారమైనా వారికి అందచేస్తానని చెప్పి రూ.25వేల కోట్లు అందచేయడం జరిగిందని వివరించారు. దేశంలోనే ఏ ముఖ్యమంత్రి ఇప్పటి వరకు చేయని విధంగా మెనిఫెస్టోకు నిజమైన అర్థం చెప్పారని అన్నారు. కరోనా కారణంగా రెండు సంవత్సరాల పాటు రాష్ట్రానికి ఎటువంటి ఆదాయం లేకపోయినా జగనన్న ఇచ్చిన మాట మేరకు ఏ సంక్షేమ పథకాన్ని నిలుపుదల చేయకుండా అమలు చేశారని వివరించారు. ఇలాంటి సంక్షేమాన్ని అందిస్తున్న ముఖ్యమంత్రి చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు తన కుమారుడు లోకేష్ ను పాదయాత్రకు పంపించారన్నారు.రాష్ట్రంలో లోకేష్ నిర్వహించిన పాదయాత్రలో ముఖ్యమంత్రి జగనన్న చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరూ వివరించారని, దీంతో నాలుగేళ్ల పాటు హామీలను తీవ్రంగా విమర్శించిన చంద్రబాబునాయుడే ఆ పథకాలను తాను అమలు చేస్తానంటూ మెనిఫెస్టోను ప్రజల ముందుకు తీసుకొచ్చారని, 2014లో ఇచ్చిన హామీల అమలు ఎలా జరిగిందో అక్కచెల్లెమ్మలందరికి తెలుసునన్నారు.గతంలో ఆయన ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిన ఆయన మళ్లీ ఇప్పుడు జగనన్న చేస్తున్న సంక్షేమ పథకాలను కాపీ కొడుతూ ప్రజల ముందుకు వస్తున్నారని, ఇలాంటి వారిని ప్రజలు విశ్వసించే పరిస్థితుల్లో లేరన్నారు. సంక్షేమాభివృద్ధికి నిజమైన అర్థం చెప్పిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించుకుంటే ప్రతి ఒక్కరి కుటుంబం మళ్లీ వృద్ధిలోకి వస్తుందని పేర్కొన్నారు. సంక్షేమ ప్రభుత్వం చేస్తున్న ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను ప్రతి ఒక్క చెల్లెమ్మ తీసుకోవాలని అన్నారు. అనంతరం సంగం మండలంలో వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత కింద మంజూరు అయిన రూ.5.08 కోట్ల నమూనా చెక్కును మహిళలకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ సీనియర్ నాయకులు కె.రఘునాథరెడ్డి,మండల కన్వీనర్. పులగం శంకర్ రెడ్డి,సొసైటీ చైర్మన్, పందిళ్ళపల్లి శివకుమార్ రెడ్డి, పందిళ్ళపల్లి మహేశ్వర్ రెడ్డి, కర్నాటి రవీందర్ రెడ్డి, ఊటుకూరు జనార్దన్ రెడ్డి, కోరిమెర్ల ప్రసాద్ రెడ్డి, ఆర్యవైశ్య నాయకులు అనుమాల శెట్టి రామారావు, దేవస్థాన చైర్మన్ పెరుమాళ్ళ రవీంద్రబాబు, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్కే జహంగీర్, దుగ్గి అనిల్, ఎం దాసి మహేష్,తాసిల్దార్.నాగరాజు,ఏపీఎం, ఎస్.ఐ నాగార్జున రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్ లో క్రీడోత్సవాలు

**గూడూరు, మేజర్ న్యూస్** లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్ 39 వ క్రీడోత్సవాలు ( స్పోర్ట్స్ డే) ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా మామిడి లక్ష్మయ్య విచ్చేసినారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకి చదువుతోపాటు, ఆటలు కూడా ఎంత ముఖ్యమో చక్కటి ఉదాహరణలతో వివరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని, బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపల్ నమశివాయం గారు, హెడ్మాస్టర్ సురేష్ కుమార్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గొట్టిపాటి కి ఘన నివాళులు అర్పించిన - మాలేపాటి, బొల్లినేని



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో గురువారం రైతు బాంధవులు, కావలి మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు స్వర్గీయ గొట్టిపాటి కొండప నాయుడు22వ వర్ధంతి సందర్భంగా కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మరియు ఉదయగిరి మాజీ శాసన సభ్యులు బొల్లినేని రామారావు కావలి పట్టణంలోని ఆయన కాంస్య విగ్రహం వద్ద గొట్టిపాటి కొండప నాయుడు చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి హాజరై వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సుబ్బానాయుడు మాట్లాడుతూ, ఆయనకు మా కుటుంబంతో ఉన్న సంబంధం మరువలేనిదని, గొట్టిపాటి కొండపనాయుడు ఆశయాలను కొనసాగిస్తామని, రైతాంగానికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు.అనంతరం ప్రభుత్వ ఏరియా వైద్యశాల నందు రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

# జాతీయ ఓటర్ డే దినోత్సవ సందర్భంగా ఓటు హక్కు వినియోగంపై పోలీసు అధికారులు, సిబ్బందిచే ప్రతిజ్ఞ - జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి.



**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:**జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగాఓటు హక్కు వినియోగంపై పోలీస్ అధికారులు, సిబ్బందిచే జిల్లా ఎస్పీ ప్రతిజ్ఞ చేయించారు జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఉదయం పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు పోలీసు అధికారులు , సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించి, ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైన ఆయుధం.ఓటరు దినోత్సవం ప్రధాన లక్ష్యం ఓటర్లకు సాధికారిత, జాగురూకత, భద్రత కల్పిస్తూ, సమాచారాన్ని అందించడం.ప్రతి ఒక్కరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలి.మీతో పాటు కుటుంబ సభ్యులకు, తోటి స్నేహితులు, స్థానికులకు చైతన్యం కల్పించాలన్నారు.ప్రతిజ్ఞ:భారత దేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రాభవాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు వేస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము.

# చీప్ పాలిటిక్స్ చేయడం సరికాదు





### -ఎమ్మెల్యే అనిల్ ప్రోద్బలంతోనే పార్టీ కార్యాలయం మూసివేత

### - జనసేన జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్‌రెడ్డి.

**నెల్లూరు మేజర్ న్యూస్:**నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ చీప్ పాలిటిక్స్ చేస్తున్నారని, ఆయన ప్రోద్భలంతోనే 48వ డివిజన్‌లో ఉన్న టీడీపీ కార్యాలయాన్ని మూయించారని జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి విమర్శించారు. గురువారం నగరంలోని 48వ డివిజన్‌లోని విఘ్నేశ్వరపురంలో నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు తో కలిసి ఆయన జనం కోసం జనసేన కార్యక్రమం, బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాలను నిర్వహించారు. జనసేన పార్టీ నాయకుడు సాయిమోహన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేసి ప్రజలతో మమేకమయ్యారు. తొలుత డివిజన్‌లోని టీడీపీ బూత్ కార్యాలయానికి రావాలని టీడీపీ డివిజన్ నాయకులు పొన్నూరు సురేష్ .. జనసేన నేతలను ఆహ్వానించారు. ఈ సందర్భంగా మనుక్రాంత్‌రెడ్డి మాట్లాడుతూ 48వ డివిజన్‌లో గత మూడు నెలల నుంచి టీడీపీ కార్యాలయం ఉందని, అయితే ఈరోజు ఎమ్మెల్యే అనిల్ సూచనలతో టౌన్‌ప్లానింగ్ అధికారులు కార్యాలయానికి వచ్చి అనుమతి లేదంటూ మూయించారన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఓడిపోతానని ఎమ్మెల్యే అనిల్ మూయించడం నీచమైన చర్య అన్నారు. త్వరలోనే నగర ప్రజలు అనిల్‌కు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.అనిల్ కక్ష సాధింపు చర్యలో భాగంగా ఈ రోజు టీడీపీ కార్యాలయాన్ని మూయించారన్నారు. ఎవరైనా వైసీపీ వైఫల్యాలను ప్రశ్నిస్తే .. వారిపై దౌర్జన్యాలు చేయడం, ఇళ్లు కూల్చివేయడం లాంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. నేరాల్లో ఏపీలోనే నెల్లూరు జిల్లా నాల్గవ స్థానంలో ఉందని అనేక సర్వేలు చెబుతున్నాయని గుర్తు చేశారు. నెల్లూరు జిల్లాలో రౌడీయిజం ఎక్కువైపోయిందన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రాకుండా చూడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో వైసీపీ వారు ఓడిపోతారనే భయం వారిలో పట్టుకుందన్నారు. ఈ వైసీపీ ఆగడాలకు నెల్లూరు ప్రజలు స్వతంత్రంగా బయట తిరగలేకపోతున్నారన్నారు.ఈ సందర్భంగా జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మాట్లాడుతూ జనసేన, టీడీపీ నాయకులకు వస్తున్న ప్రజాదరణ చూసి ఎమ్మెల్యే అనిల్ ఓర్వలేక కార్యాలయాన్ని మూయించేందుకు కుట్ర పన్నారన్నారు. మూడు నెలలు నుంచి ఆఫీస్ కొనసాగుతున్నా .. కార్యాలయం నిర్మించేటప్పుడు రాని మున్సిపల్ అధికారులు అక్రమ కట్టడాలు అని చెప్పి మూయించడం సిగ్గుచేటన్నారు. వైసీపీ అధిష్టానం ఇప్పటి వరకు నాలుగు జాబితాలు విడుదల చేసిందని , అందులో అనిల్ పేరు ఇప్పటికీ ప్రకటించలేదన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యే అనిల్‌ను ప్రజలు గెలిపిస్తే ఆ కృతజ్ఞత కూడా లేకుండా విపక్షాల పార్టీ కార్యాలయాలు మూయించి వేస్తే రాజకీయం ఆగిపోదన్నారు. చెట్టు కిందైనా కూర్చుని రాజకీయం చేసి అనిల్‌కు ఓడిస్తామని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, జనసేన డివిజన్ ఇన్‌చార్జి కనగలూరు సురేష్ , టీడీపీ డివిజన్ నాయకులు పొన్నేరు సురేష్, జనసేన నగర ప్రధాన కార్యదర్శి షేక్ కంతర్ , నగర కార్యదర్శులు జీవన్, ప్రతాప్ నగర డివిజన్ ఇంచార్జ్ లు శనివారపు అజయ్ బాబు ,శ్రీమంతుల కిషోర్ , నగర నాయకులు జ్యోత్స్న , తేజ , ప్రవీణ్ , సాయి , మని , మంజుల తదితరులు పాల్గొన్నారు.

# గొట్టిపాటికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో గురువారం మాజీ శాసనసభ్యులు రైతు బాంధవుడు గొట్టిపాటి కొండప్ప నాయుడు 22వ వర్ధంతి సందర్భంగా కావలి ఏరియా వైద్యశాలలో దగ్గర ఉన్న ఆయన కాంశం విగ్రహానికి కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# చిన్న పరిశ్రమలను ప్రోత్సహించడమే ప్రభుత్వ ధ్యేయం.



**నాయుడుపేట, (మేజర్ న్యూస్):**తిరుపతి జిల్లా నాయుడుపేటలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గురువారం నాడు ఏర్పాటుచేసిన పేపర్ ప్లేట్ల తయారీ కేంద్రమును సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, ప్రారంభించారు.నాయుడుపేట మున్సిపాలిటీ మెప్మాలో సభ్యురాలైన కె. ఆదిలక్ష్మి మహిళా స్వయం ఉపాధి కార్యక్రమంలో భాగంగా పట్టణ మహిళ ప్రగతి యూనిట్ లో భాగంగా ఈ పేపర్ ప్లేట్ల తయారీ కేంద్రమును ఏర్పాటు చేయడం జరిగిందని, ఇదే విధంగా చిన్న మరియు కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని కిలివేటి సంజీవయ్య కోరారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య తో పాటు నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, నాయుడుపేట యం.పి.పి. ధన లక్ష్మి, కో ఆప్షన్ మెంబర్ చదలవాడ కుమార్, కౌన్సిలర్ షబ్బీర్, వైసిపి నేతలు రాహుల్,రహంతుల్లా, సాదు మోహన్ మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## కిలివేటి సంజీవయ్య కు ఆత్మీయ సన్మానం.



**నాయుడుపేట, ((మేజర్ న్యూస్):** సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జలదంకి మదన్ మోహన్ రెడ్డి, తంబి రెడ్డి సురేష్ రెడ్డిలు సన్మానించారు. గురువారం వారు నెల్లూరులోని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు శాలువాలు కప్పి సన్మానించారు. ఎమ్మెల్యే సంజీవయ్యను మూడవసారి సూళ్లూరుపేట నియోజకవర్గ వైసిపి అభ్యర్థి గా ప్రకటించిన నేపథ్యంలో వారు ఎమ్మెల్యే సంజీవయ్యను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోవు ఎన్నికలలో కిలివేటి సంజీవయ్య అత్యధిక మెజార్టీ సాధించి మంత్రిగా బాధ్యతలు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.